జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 2 | జనవరి | 2025 ◆ పేజీలు : 4

# కరీంనగర్ రూరల్ ఏసీపీగా శుభం ప్రకాష్



*కరీంనగర్ క్రైం, జనవరి 1, ప్రజాజ్యోతి*

కరీంనగర్ రూరల్ ఏసీపీగా శుభం ప్రకాష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు,మహారాష్ట్ర, వార్ధ జిల్లాకి చెందిన శుభం ప్రకాష్ ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్ నందు అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీగా కేటాయించబడ్డారు,బాధ్యతల స్వీకరణ అనంతరం ఏ.ఎస్.పి. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ.లు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు.పరిధిలో జరిగే నేరాలపై చర్చించారు.



**అభివృద్ధిని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ అడ్డగోలు వ్యాఖ్యలు**

**పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

## ఏ ఒక్క రైతుకు...
# అన్యాయం జరగనివ్వం...

*గోదావరిఖని, జనవరి 1, (ప్రజాజ్యోతి)*

రాష్ట్రంలోని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం నియోజకవర్గాన్నిసుమారు రూ.300కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామన్నారు.ఇప్పటికే రూ.25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని,ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు.రైతులు పండించిన

మిగతా 2 లో...

## మొక్కల పెంపకం..
# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**పార్కుల అభివృద్ధికి కృషి**
**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



*జగిత్యాల బ్యూరో, జనవరి 1, ప్రజాజ్యోతి*

అడవులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం 2కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలకు ప్రశాంతమైన పచ్చదనం తో కూడిన ఆహ్లాదకర వాతావరణం కోసం నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. జగిత్యాల పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో 400 ఎకరాలలో విస్తరించి ఉన్న అంబర్ పెట్ పరిసర ఫారెస్ట్ ప్రాంతం జగిత్యాల ప్రజలకు కనువిందు చేయనుంది. అర్బన్ పార్కులో వాచ్ టవర్, సోలార్ బోర్ పంపులు పగోడా వివిధ జంతువుల చిత్రాలు

మిగతా 2 లో...

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి

*జమ్మికుంట, జనవరి 1, ప్రజాజ్యోతి*



తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్ దివిస్తూ భవిష్యత్ లో ఉన్నత పదవులు పొంది నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ తండ్రికి తగ్గ తనయుడు గా ఎదగాలని ఆశీర్వదించారు.. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గంలోనీ రైతులకు నూతన సంవత్సర లో పంటలు మంచిగా పండాలని అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

*కరీంనగర్ టౌన్, జనవరి 1, ప్రజాజ్యోతి*



బుధవారం 2025నూతన సంవత్సరం పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ లోని సిఎం ఇంటివద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని పలు అభివృద్ధి పనుల గురించి సీఎంతో చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలన్నారు. మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



*జగిత్యాల క్రైమ్, జనవరి 1, ప్రజాజ్యోతి:*

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## మొక్కల పెంపకం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





(మొదటి పేజీ తరువాయి...)

తదితర వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జగిత్యాల పట్టణ ప్రజలు కాంక్రీట్ జంగిల్ నుండి ఆహ్లాదకరమైన వాతావరణం అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు . నేటి సమాజం లో పిల్లలకు అడవుల పై అవగాహన అవసరం ఉందనీ అన్నారు. ఏకోటురీజం,మున్సిపల్,సీడీపీ,కలెక్టర్ తదితర నిధులతో అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషిచేస్తా అన్నారు.జగిత్యాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం గా ఉంటుంది అన్నారు ఎమ్మెల్యే. జనవరి 20 వరకు ప్రారంభం చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం అని,అధికారులతో కలిసి అభివ్రుది పనులు పరిశీలన చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అచ్యుత రావు,కౌన్సిలర్ లు బద్దం లత జగన్,కోలగాని ప్రేమలత సత్యం,కూతురు రాజేష్,తోట మల్లికార్జున్,కోరే గంగమల్లు,అల్లే గంగాసాగర్, కో ఆప్షన్ సభ్యులు, ఎఫ్ ఆర్ వో పద్మ రావు, డిఆర్ఓ శ్రీనివాస్,నాయకులు దాసరి ప్రవీణ్,రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి, మహేష్, కూతురు శేఖర్, మనోహర్, జంగిలి శశి, భూమయ్య, శ్రీనివాస్ రావు, లవంగ శ్రీనివాస్, మల్లేష్, అంజి రెడ్డి, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వం

(మొదటి పేజీ తరువాయి...)

పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు జరుగుతుంటే ప్రతిపక్ష నేతలు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పాటిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని,ప్రతి పనిని పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు. దావోసస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు.పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నామని,త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎన్.రవికుమార్, కొలిపాక సుజాత, ముస్తఫా, పెద్దెల్లి తేజస్విని, జాలి రాజమణి, తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ సేవలు అభినందనీయం





**వాసవి వనిత క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.**

**క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు అందిస్తాం.**

**మొదటి రోజు మహిళలకు చీరల పంపిణీ.**

*జమ్మికుంట, జనవరి 1, ప్రజాజ్యోతి*

వాసవి వనిత క్లబ్ సభ్యులు సేవనే ప్రధాన ధ్యేయంగా ముందుకు కొనసాగాలని సమాజ సేవలో క్లబ్ సభ్యులు ముందు వరుసలో ఉండాలని వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అకిరాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం జమ్మికుంట పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట పట్టణ వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు సేవలో అందిస్తున్నామని అన్ని రంగాల్లో క్లబ్ సేవలు అందిస్తూ క్లబ్ సభ్యులు ముందుకు కొనసాగుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఎన్నుకోబడిన వాసవి వనిత క్లబ్ పదవీ కాలం డిసెంబర్ నెలతో ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా స్వామి శెట్టి అఖిలాండం ప్రధాన కార్యదర్శిగా నూక సంధ్య కోశాధికారిగా దోమ కుంట్ల జ్యోతిని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. వాసవి వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ అయిత రమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు వనిత క్లబ్ సేవలను విస్తృతంగా అందించాలని వీలైనంతవరకు ఎక్కువ మంది సభ్యులను తీసుకొని అందరి సహకారంతో ముందుకు పోవాలని వారికి సూచించారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన కమిటీ చేత ఇంటర్నేషనల్ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం జరిపించారు.

**వనిత క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తాం.**

వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన స్వామిశెట్టి అఖిలాండం మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు. ప్రధానకార్యదర్శి సంధ్య కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి క్లబ్ సభ్యుల సహకారంతో క్లబ్బును ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. ప్రమాణ స్వీకారం రోజున ముగ్గురు నిరుపేద మహిళలకు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నూతనవస్త్రాలను అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా వాసవి వనిత క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తామని ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం కావడానికి సహకరించిన మాజీ అధ్యక్షురాలు మురికి పూర్ణిమకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణాదేవి ని వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్ రీజినల్ సెక్రెటరీ అయిత రమాదేవి జిల్లా నాయకులు అకినపల్లి శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ అడ్మినిస్ట్రేషన్ జైన అర్చన,జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్, తంగళ్ళపల్లి రాజభాస్కర్ ,వైస్ గవర్నర్ పుల్లూరి బాలమోహన్,సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్స్ ఆకినపల్లి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు రావికంటి నీలకంఠం,రమేష్‌బాబు,గందె ప్రవీణ్, రీజనల్ సెక్రటరీ నూక కృష్ణ గంప సురేందర్ వాసవివంత క్లబ్ మాజీ అధ్యక్షులు రావికంటి నీలకంఠం పలువురు మహిళలు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా బీసీలు తరలి రావాలి



*జమ్మికుంట, జనవరి 1, ప్రజాజ్యోతి*

స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధనకై బీసీ మహాసభ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జనవరి 3 తేదీన తలపెట్టిన సభకు పార్టీలకతీతంగా బీసీలు కదలి రావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం బాధ్యులు సాయి కృష్ణ పిలుపునిచ్చారు. హుజరాబాద్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ మహాసభ పోస్టర్ను రిలీజ్ చేశారు ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలుగా మేము ఊరుకునేది లేదు హెచ్చరించారు. బీసీలుగా మేము సమగ్ర కులగణన సర్వే ప్రకారం మేము 60% ఉన్నందున స్థానిక సంస్థల్లో బిసిలమైన మేము అన్యాయానికి గురవుతున్నందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు పరచాలని బీసీ మహాసభ నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా బాధ్యులు తులసి లక్ష్మణ మూర్తి, చిలుక మారి శ్రీనివాస్, గడ్డం రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటలిజెన్స్ గంగాధర్ కు ఉత్తమ సేవా పతకం

*జగిత్యాల టౌన్, జనవరి 1, ప్రజాజ్యోతి:*



పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హోం శాఖ ఎంపిక చేసింది.కాగా ఇంటలిజెన్స్ కరీంనగర్ జోన్ లోని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు జిల్లా కేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ వావిలాల. గంగాధర్(హెచ్. సి 1652)ను ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తో పాటు రూ. 30,000/- నగదు రివర్డ్ కు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ ఇంటెలిజెన్స్ పోలీస్ వృత్తి రీత్యా ఎక్కువగా ప్రజాసంబంధాల్లో ఉండడం వృత్తిలో నిబద్దత,ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఈ పతకానికి ఎంపిక చేసినట్లు తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ వి. గంగాధర్ గతంలో అనేక సేవా పతకాలు అందుకోగా విధినిర్వహణలో నైపుణ్యం అంకితభావంతో ఆయన చేసిన పనికి ఉన్నతాధికారుల మన్ననలను కూడా పొందారు.అయితే గంగాధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల ఇంటెలిజెన్స్ కరీంనగర్ జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఎస్సై వెంకటయ్య లు అభినందించగా ఫీల్డ్ ఆఫీసర్లు ఎం. శ్రీనివాస్ ,రషీద్, నయీమ్,రాము,సాగర్, రైటర్ రియాజ్ లు శుభాకాంక్షలు తెలియజేసారు.

# విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు





**కరీంనగర్ క్రైం,జనవరి 1,ప్రజాజ్యోతి**

నూతన సంవత్సరం వేడుకల వేళ కరీంనగర్ లో మంగళవారం రాత్రి పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు.కరీంనగర్ లో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటాయి. 2024 సంవత్సరానికి ప్రజలు వీడ్కోలు పలికి 2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు.యువతీ,యువకులు, మహిళలు,చిన్నారులు,పెద్దలు ప్రతీఒక్కరూ న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్యాన్స్ లు,కేక్ లు కట్ చేయడంతో పాటు టపాసులు పేల్చుతూ యువత సందడి చేశారు.కొందరు మద్యం మత్తులో మునిగిపోయారు.ఈక్రమంలో మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి పోలీసులు గట్టి షాకిచ్చారు. నగరంలో భారీ సంఖ్యలో మద్యం బాబులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్పందన అనాథాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

### అనాధ పిల్లల కళ్ళల్లో ఆనందం చూడడమమే మా లక్ష్యం

### సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్

**జమ్మికుంట, జనవరి 1, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో 2025 నూతన సంవత్సరం సందర్భంగా...సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో,ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్,అలాగే అగ్రికల్చర్ ఫర్టిలైజర్ సభ్యులతో తన మిత్రులతో కలిసి బుధవారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్ అందజేసి, ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ పిల్లలను ఉద్దేశించి పిల్లలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ మంచిగా చదువుకోవాలని వారికి సూచించారు.గత 15సంవత్సరాలుగా అనాధ పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. కల్మషం లేని పిల్లల మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని వారు కూడా మాకు అందరూ ఉన్నారు అనే భావన కలిగి భవిష్యత్తులో మేము




అనాధలం కాదు అన్న ధైర్యంతో ముందుకు సాగుతారని రజనీకాంత్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు ,ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రావు,జక్కె బాలరాజు, వంతడుపుల ప్రశాంత్, ఆకారపు చిరంజీవి, మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, శ్రీకాంత్, అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, రాకేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాలను దర్శించుకొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి





**ధర్మపురి (జనవరి 01,25)ప్రజా జ్యోతి:**

నూతన సంవత్సరం సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఈ సందర్భగా ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసారు.గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్నరు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బాల సదన్ అనాధ పిల్లలు



**జగిత్యాల టౌన్, జనవరి 1, ప్రజా జ్యోతి:**

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాల సదన్ అనాధ బాలికలు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ డ్రాయింగ్ కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డా.బొనగిరి నరేష్,లక్షి నారాయణ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ఏర్పాటుపై సమావేశం

**జగిత్యాల జనవరి 01 ప్రజా జ్యోతి:**

జిల్లాలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై శుక్రవారం ( జనవరి 2) న సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాన్నం రెండు గంటలకు నిర్వహించనున్న సమావేశంలో జిల్లా లో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు అంశాన్ని చర్చిస్తారు. సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సహకారవేత్తలు సమావేశం లో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా సహకార అధికారి ఆ ప్రకటన లో కోరారు.

# సింగిల్ విండో క్యాలెండర్ ఆవిష్కరణ



**చొప్పదండి, జనవరి 1 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన క్యాలెండర్ ను సంఘ అధ్యక్షులు మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో రైతులకు వర్షాలు సరిగా కురిసి పంటలు పండి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. అలాగే నాలుగో విడత రుణమాఫీలో భాగంగా సంఘ రైతులకు 74 మందికి 59,92,005 రూపాయలు రుణ మాఫీ ప్రభుత్వం ద్వారా సంఘానికి వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన లిస్టు సంఘ కార్యాలయం చొప్పదండిలో అందుబాటులో ఉందని రైతులు సంఘంలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే మాఫీ అయినా రైతులు కొత్తగా పంట రుణాలు సంఘం నుండి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహేష్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి,నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి,సత్తు నర్సయ్య,కోస్న తిరుపతి రెడ్డి,బండారి కొమురయ్య,మంగలారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# దుర్గాభవానీ అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



**కరీంనగర్ రూరల్,జనవరి 1,ప్రజాజ్యోతి**

నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీ దుర్గాభవానీ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కారించుకుని ఆలయాన్ని పూలతో అలంకరించారు.ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్,ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి,నీరుమల్ల తిరపతి, సభ్యులు కైలస నవీన్ లతో పాటు భక్తులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదం వృద్ధ దంపతుల మృతి

**ధర్మపురి, జనవరి 1, (ప్రజా జ్యోతి:)**



బుధవారం రోజున తెల్లవారుజామున సుమారు 02.25 గంటల ప్రాంతంలో యస్ ఆర్ ఆర్ గార్డెన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యులు అయినా కూస చంద్రయ్య,కూస భాగ్యమ్మ రామయ్యపల్లి గ్రామస్తులు అనువారు నూతన సంవత్సరం సందర్భంగా రాత్రివేళ ధర్మపురి లోని చర్చి ప్రార్థన ముగించుకొని తిరిగి వారి ఇంటి కైనా రామాయపల్లికి వెళుచుండగా యస్ ఆర్ ఆర్ ఫంక్షనల్ వద్ద వారికి ఎదురుగా వస్తున్న కారు వాహనం అందులోని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ కూస చంద్రయ్య మరియు భాగ్యమ్మ వెళుతున్న టీవీఎస్ యాక్స్ యల్ నీ ఢీకొన్నాడు. కారు టీవీఎస్ యాక్స్ యల్ బండిని ఢీకొనగా కూస చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.కూస భాగ్యమ్మను 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాలకు తరలించగా ఈరోజు ఉదయం 6:30 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతి చెందింది.డ్రైవర్ వివరాలు తెలుసుకోగా నూలుకొండ అన్షుమాన్ మంచిర్యాల్ అని తెలిసింది.మృతుడి కోడలు అయినా కూసా సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినము దర్యాప్తు జరుగుచున్నది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఉమ్మడి జిల్లాకో జోనల్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే బాగుండేది

## క్రమశిక్షణకు మారు పేరు డిటిఎఫ్ యూనియన్

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో జనవరి 01 ప్రజా జ్యోతి:**

జోనల్ విధానం, 317 జిఓ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టు లా ఉందని రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాకో జోనల్ పేరిట పది జోనళ్ళు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.డెమోక్రటిక్ టీచర్స్ యూనియన్ రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం జగిత్యాలలోని ఇందిరాభవన్ లో టీచర్లతో కలిసి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ డిటిఎఫ్ క్రమశిక్షనకు మారు పేరు అని చెబుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తున్నారు. 317 జీ ఓ లో జోనల్ విధానం ఏర్పాటు సరిగా లేకపోవడంతో అది ఉద్యోగులకు గొడ్డలుపెట్టులా ఉందన్నారు.దీని పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందాన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా మీ ప్రతినిధి అని ఎమ్మెల్సీగా నా విజయంలో మీపాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. శాసన మండలిలో టీచర్లు, ఉద్యోగులసమస్యలు ,నిరుద్యోగులైన పట్టభద్రులకు ఉపాధిపై పలు మార్లు చర్చించ్చానని జీవన్ రెడ్డి చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల నియామాకం, బదిలీలు, పదోన్నాతులు చేపట్టిందని ఇక ఉద్యోగులకు పిఆర్సి, డీఏ లు పెండింగులో ఉన్నాయనని వివరించారు. ఖాళీల మేరకు ఉద్యోగాలు భర్తీ చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించ్చిందని,దానిలో భాగంగానే నిన్న టెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.సమాజ నిర్మాణంలో విద్య ప్రధానమని అందుకే విద్య ప్రాథమిక హక్కుల్లో చేర్చాబడిందని, విద్యాభివృద్ధికి టీచర్లు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.2004 తర్వాత ఉద్యోగం పొందినవరికి కాంట్రిబ్యుషన్ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుందని, అంతకంటే ముందు ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వరుస్థిస్తుందాన్నారు.పాఠశాలల్లో స్కావేంజర్ల నియామకం రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చేపట్టాగా జగిత్యాల జిల్లలో కలెక్టర్ నిధులు లేవని చేపట్టలేదని డిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నంరాంరెడ్డి, ఇతర టీచర్లు జీవన్ రెడ్డి దృష్టికి తేగా ప్రతి పాఠశాలలో ఒక స్కావేంజర్ ఉండేలా కలెక్టర్ తో మాట్లాడతానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.జగిత్యాలలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్య హాబ్ గా చేశానని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రిస్క్ తీసుకుని అందరిని మెప్పించి స్థల సేకరణ చేసి సొంత భవనాలు నిర్మాణం చేశానని జీవన్ రెడ్డి తెలిపారు.యూత్ కాంగ్రెస్ నాయకులు రూపొందించిన క్యాలెండర్ ను గాజుల రాజేందర్, ముకేశ్ ఖన్నా, రఘువిర్ గౌడ్, దుర్గయ్య, రేపల్లె హరికృష్ణ తదితర నాయకులతో కలిసి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.వాకార్స్ అసోసియేషన్ సభ్యులు గౌతమ్ రెడ్డి ,టివి సూర్యం, ప్రభాకర్ రావు, పాత్రికేయులు ఎన్నం కిషన్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి ,రాజ్ కుమార్,మహిళాకాంగ్రెస్ నాయకురాళ్లు తాటిపర్తి విజయలక్ష్మి దేవెందర్ రెడ్డి , అల్లాల సరిత రమేష్‌రావు, నాగిరెడ్డి రజిత, చిట్లలత, పెరుకపల్లె ప్రజలు, ప్రయివేట్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, జనవరి 1(ప్రజాజ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిశారు.బుధవారం పార్టీ నాయకులతో సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని పోలీస్ కమిషనర్ నివాసం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పారిశ్రామిక ప్రాంతంలో శాంతి భద్రతలను ప్రస్తావించారు.కోల్ బెల్ట్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకున్న చర్యల పై చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టామని కమిషనర్ వివరించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ముస్తఫా,నాయకులు కాల్వ లింగ స్వామి,ఫక్రుద్దీన్,పాతపెల్లి రవికుమార్, యుగేందర్ ఉన్నారు.

## ఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు



**గోదావరిఖని, జనవరి 1(ప్రజాజ్యోతి )**

గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం ప్రెస్ క్లబ్ ఆడిటోరియమ్ లో జరిగిన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పూదరి కుమార్,పందిళ్ళ శ్యాంసుందర్,కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్ హాజరై సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో సమిష్టిగా ముందుకు సాగుతూ మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు అల్లంకి లచ్చయ్య,వేల్పుల నారాయణ,జక్కం మారుతి,సీనియర్ జర్నలిస్టులు కోల లక్ష్మణ్,మాదాసు రామ్మూర్తి,చంద్రశేఖర్ రెడ్డి,దయానంద్ గాంధీ,తగరపు శంకర్,పాలకుర్తి విజయ్ కుమార్,ఇజ్జగిరి శ్యామ్,కెఎస్ వాసు,బైరం సతీష్,మామిడి సత్యనారాయణ, దబ్బెట శంకర్,కుమార్,మూల శంకర్,రాజ్ కుమార్,మాటేటి శ్రీనివాస్,నీల శ్రీనివాస్,అసినిపర్తి శ్రీనివాస్,రంగు తిరుపతి,సందుపట్ల తిరుపతి రెడ్డి,రాందేని సదానందం,కంది నాగరాజు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల రూరల్,జనవరి 1, ప్రజా జ్యోతి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామిని విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పర్యవేక్షకులు హరిహరనాథ్ శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. వారు ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నూతనంగా ఎన్నికైన మస్జీద్ కమిటీ అధ్యక్షునికి సన్మానం

**– సీనియర్ జర్నలిస్ట్ చాంద్ పాషా**



**కోరుట్ల జనవరి 01 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని బిలాల్ పుర లో గల అహలే హదీస్ ఖలీద్ బిన్ వాలీద్ మస్జీద్ కు సంబంధించిన ఎన్నికలు డిసెంబర్ 27 నాడు ఖాలీద్ బిన్ వలీద్ మస్జీదులు నిర్వహించారు. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షునిగా కబీర్ అహ్మద్ గెలుపొందారు ఈ సందర్భంగా కోరుట్ల ఉర్దూ పత్రిక పాత్రికేయులు సీనియర్ జర్నలిస్ట్ చాంద్ పాషా కబీర్ అహ్మద్ ని సన్మానించడం జరిగింది. నూతన ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకం పై నన్ను గెలిపించిన మస్జీద్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అబ్దుల్ హఫీజ్ ,ఇర్ఫాన్, మౌలానా లతీఫ్ ఉమ్మరి, అబ్దుల్ అలిమ్, ఖలీల్, మతిన్ ,సాజిత్, శంషాద్దీన్, తలహా పాల్గొన్నారు.

## పెంచిన హమాలీ రేట్ల జి. ఓ ను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని నిరసన

**జగిత్యాల టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి:**




పెంచిన హమాలీ రేట్ల జి ఓ ను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల సివిల్ సప్లై హమాలీ యూనియన్ అద్వర్యం లో బుధవారం సివిల్ సప్లై గోదాం వద్ద నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో హమాలీ రేట్లను పెంచుతామని ప్రకటించి పెంచలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా హమాలీ రేట్ల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని, వెంటనే తమ హమాలీ ల రేట్లను పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో హమాలీ సంఘ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన పెరిక పల్లె గ్రామస్తులు

**జగిత్యాల బ్యూరో జనవరి 1 ప్రజా జ్యోతి:**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన తిప్పన్నపెట్ మధిర గ్రామం పేర్కపల్లి గ్రామ ప్రజలు. పెర్కపల్లి గ్రామాన్ని నూతన గ్రా మ పంచాయతీగా ఏర్పాటు చేయాలని,తిప్పన్న పెట్ గ్రామ పంచాయతీ నుండి పెర్కపల్లి 3 కిమీ దూరం ఉన్నందున,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పొందడం లో జాప్యం జరుగుతుందని,గ్రామంలో దాదాపు 1500 జనాభా ఉందని,గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేసిన పెర్కపల్లి గ్రామ ప్రజలు.

## మెడికల్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**జగిత్యాల టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రం చింతకుంట చెరువు సమీపంలో ని శ్రీ సూర్యనారాయణ ధనలక్ష్మి సహిత ధన్వంతరి దేవాలయంలో హోల్ సేల్ మెడికల్ అసోసియేషన్ వారు రూపొందించిన 2025 నూతన సంవత్సర కాలమానిని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి శ్రీ వి.ఉపేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ధన్వంతరి దేవాలయంలో సత్సంగం హారతి అనంతరం డాక్టర్ ఉపేందర్ గారు కాలం మానిని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు చిలక ముక్కు నాగరాజు, హోల్సేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గాలిపల్లి నరసయ్య, వడ్లకొండ రవీందర్, పాల్తేపు శంకర్, ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, ఆలయ అధ్యక్షుడు పాల్తే పు శంకర్, కార్యదర్శి వి., శంకర్, డాక్టర్ ధనుంజయ,తవుటు రామచంద్రం, డాక్టర్ వెంకట రాజం, గుండ సుధాకర్,సుబ్బారావు, రాధా కిషన్,నీలి కిషన్, తదితరులు పాల్గొన్నారు.